**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

**విజయవాడ,**
**తేది : 07 ఏప్రిల్, 2020.**

**శ్రీయుత వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి గారికి,**
గౌరవ ముఖ్యమంత్రి,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము,
వెలగపూడి.

**ప్రచురణార్థం:** సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి పెనుమల్లి మధు ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాం. **– జె.ప్రభాకర్,** ఆఫీస్ కార్యదర్శి

**విషయం : లాక్‌డౌన్ నేపథ్యంలో ఎస్ఈజెడ్ అచ్యుతాపురం, పరవాడ ఫార్మాసిటీ, రాంబిల్లి ఎన్.ఎ.ఒ.బి. పరిసర ప్రాంతాల్లో వలస కూలీలను 7 వేల మందిని ఆదుకోవాలని కోరుతూ...**

**ఆర్యా!**

లాక్‌డౌన్ నేపథ్యంలో ఎస్ఈజెడ్ అచ్యుతాపురం, పరవాడ ఫార్మాసిటీ, రాంబెల్లి ఎన్ఎఒబి ప్రాంతాల్లో వలస కూలీలు 7 వేల మంది కూలీలు నిరాధరణకు గురయ్యారు. ఈ కూలీలంతా పరిసర రాష్ట్రాల నుండి వచ్చి వలస కూలీలుగా ఉన్నారు. స్థానికంగా అడపాదడపా కొందరు భోజనాలు పెట్టినా ఎక్కువమందికి పూట గడవడం లేదు. స్థానికంగా కొందరు, కార్మిక యూనియన్లు అధికారుల దృష్టికి వీరి గురించి తీసుకువచ్చినా ఆదుకున్న పరిస్థితి లేదు. యాజమాన్యాలు ఈ వలస కూలీలను పట్టించుకోకుండా వదిలివేశారు. కనుక ఆహారము, మంచినీరు వీరికి తక్షణం అందించాలని కోరుతున్నాము.

వివిధ గ్రామాలు, సంస్థలలో ఉన్న కార్మికుల వివరాలను ఈ క్రింద పేర్కొంటున్నాము.

రీజనల్ కంటైనర్ లైన్స్ కూనవానిపాలెంలో 1000 మంది, ఏషియన్ పెయింట్స్ జంగులూరు 200 మంది, సవేరా పూడిమడక 100 మంది, అబిజిత్ ఫెర్రో ఎల్లాయిస్ కూనవానిపాలెం 100 మంది, మైలాన్ ఫెర్రో ఎల్లాయిస్ అచ్యుతాపురం 200 మంది, ఫార్మా సిటీ మోసియాహా పేట ఎస్ఈజెడ్ కాలనీ 1000 మంది, భవన నిర్మాణ రంగం ఈ ప్రాంతంలోని పై గ్రామాలు 500 మంది, లంకెలపాలెం ఫార్మాసిటీ 800 మంది, తాడి 1000 మంది, తానం 400 మంది, పరవాడ 300 మంది, ఇదిగాక 300 మంది ఫార్మాసిటీలో ఈ రీతిగా 7 వేల మంది వలస కూలీలు పనిచేస్తున్నారు.

**గమనిక :–** పై కార్మికులకు సంబందించిన వివరాలు ఈ క్రింది నెంబర్లను సంప్రదిస్తే తెలియజేయగలరు. మీ సమాచారం కోసం పంపిస్తున్నాము.

(1) అచ్యుతాపురం రాము – 9492343600, (2) గనిశెట్టి – 9247335058, (3) సోమినాయుడు – 8333042569.

అభివందనములతో...

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి